# కులట ::

రచన :
డి. వి. పట్టాభిరామరావ్

[సంఘంలో ఎంతో మార్పు కలిగింది కాలంతో! కాని మానవుణ్ణి ఆవరించిన కొన్ని నమ్మకములు దానిని ఇంకా వెనక్కి లాగుతున్నాయ్. ఎవరో చెప్పినవి, ఎవరో స్వార్థంతో వ్రాసినది...వారు నీచంగా హృదయంలేనట్టు చిత్రిస్తున్నా అవి నమ్ముతున్నాం. కాని దానిలో ఉండే నిజం తెలిసికోవటం లేదు. మన బీద దేశం తిండి కోసం...హృదయాలను చంపుకొని...వాంఛలని అరికట్టుకొని ఆదర్శాలను విడచిపుచ్చి, మానవుణ్ణి ప్రతిక్షణంలో బాధించే ఆకలి కోసం విధిలేక శరీరాలను అమ్ముకుంటున్న కులటల గతి ఎన్నడయినా ఈ సంఘంలో ఆలోచింపబడ్డదా? గొప్పవాళ్లమని చెప్పుకుంటూ...వాళ్లను దూషిస్తూ...వాళ్లను అధోగతికి తెస్తున్నారు. ఆ గొప్పవారే వ్యభిచారం నీచం అంటూ ప్రచారంచేస్తూ, చీకట్లో...ముసుగుల్లో జేబులు గలగలతో...వారికి రహస్యంగా దోహదం చేస్తున్నారు. వారే తిండికోసం, ధనంకోసం వాళ్లను ఆశపెట్టి, వాళ్లను ప్రపంచంలో నీచమయిన కులటలక్రింద తయారు చేస్తున్నారు.— ఇక చదవండి.]

●

ఆదినం సాయంత్రం అలా బయలుదేరా. కాలేజీ జీవితం...తల్లిదండ్రుల రక్తంతో చేసిన పర్సుజేబును భారంగా లాగుతుంది. క్రొత్త అవడం మూలాన్ని ఏదో ఆలోచిస్తూ ఏదో వీధి వెంబడి పోతున్నా, చాలదూరం నడిచా విచిత్రమయిన వీధి వచ్చింది. చాలమంది స్త్రీలు శీతాలోక చిలుకల్లాగు అలంకరించుకొని దారిపోయేవారి వెంబడి ఎంతో ఉత్సాహంతో చూస్తున్నారు. గ్రహించా... నేను సరదాగా వారివైపు చూస్తూనడుస్తున్నా. వీధి అట్టే పెద్దది కాదు. అన్ని చిన్న పెంకుటిళ్లు మధ్యపూరిళ్లు కూడా ఉన్నాయ్ కొంచందూరం నడిచిన తరువాత ఒక పూరింటి తలుపు ఆనుకొని ఒక 20 ఏండ్ల స్త్రీ ఎంతో ఆత్రంగా చూస్తుంది కొంచం పరిశీలించి చూశా... మళ్ళీ దృష్టిమరలించ లేకపోయాను. ఆమెనలిగిన తెల్లని చీర...ముడుతలు పడ్డ జాకట్టు...కొంచం చెదిరిన ముంగురులువింత ఆకర్షణకలిగించావ్, అట్టే సౌందర్యవతికాదు...కాని ఆ కళ్ళలో ఎంతో ఆకర్షణ కనుపించింది మళ్ళీ ఆకళ్లల్లోనే ఎంతో ఆవేదన...విరక్తి...నిరాశ ప్రతిబింబించింది. విశ్రాంతికాని జీవితం...బాధాకరమయిన తృప్తి... ముఖంలో కనబడుతున్నా లేనిఉత్సాహాన్ని కల్పించుకుంటూ చూస్తూంది ఆత్మహెచ్చరించింది...ఆమె కులట ఆమెవేసి... వేశ్య...అని లోకంలో ధనవంతులు...గౌరవనీయులు...కవులు వర్ణించిన వేశ్య జ్ఞాపకం వచ్చింది 'వేశ్య అంటే మానవుడిరక్తాని పీల్చేరాక్షసి అని' అందుకు సంఘులో కారణం చూపించే చరిత్ర లేదు...అది తెలియనివ్వరు. వీరిభోగాలకి...బీదలను పీడించి యంత్రాల్లా ఉపయోగించుకుంటారు.

ఆదినంలో ఆమె కళ్ళలోని ఆవేదన, చరిత్ర ఇప్పటికి నాహృదయం చెమ్మగిల్లుతుంది. ఆమెవయిపు అలా చూస్తూన్నా దేనినీ లెక్క చేయకుండా... కాని కొంచం సిగ్గుపడి ప్రక్కకిళ్లీకొట్టు దగ్గరకు పోయి సిగరెట్టుకొంటూ అలా ఆమె వయిపు చూస్తూఆమె

ఎవ్వరినో నల్లటి వారినిపిలచి నావైపుచూపిస్తూ ఏదో చెప్పింది. షాపువాడిచ్చిన చిల్లర లెక్కపెట్టుకోకుండ అలా రోడ్డుమీదికి వెళ్లా...షాప్‌వాడు పక్కవాడితో 'అబ్బాయికి లాగిందిరోయ్' అన్నాడు. ఆమాట నామీదుగా గాలిలో కొట్టుకుపోయింది. అందుకునాకు భయంకాని...సిగ్గుకాని కలుగలేదు. రోడ్డుమీద నడుస్తున్నా మౌనంగా. ఇంతలోనల్లటి వాడువచ్చి 'బాబూ వస్తారా' అన్నాడు. అంటే అర్థమయింది. నాకు ఆశ్చర్యంకాని కలుగలేదు కొంచం ఆలోచించా...పర్సు జేబులో బరువుగా లాగింది.

సరేపద అన్నా...

ఆమె ఇంటికి వెళ్లా నన్నుచూచి మౌనంగా రెండడుగులు లోపలకివేసింది నల్లటివాడు కుర్చీ చూపించాడు, కూర్చున్నా...

'బాబూ మామూలు' అన్నాడు నల్లవాడు.

రూపాయి తీసిఇచ్చా మౌనంగా శెలవు అంటూ పోయాడు.

ఆమె తలుపు గడియవైచి ఇప్పుడేవస్తానని లోపలికిపోయింది. కొంచం చీకటిపడింది. మౌనంతో చుట్టూచూశాను...జీవితంమీద విసుగెత్తిపోయినట్లు ఆముదపుదీపం వెలుగుతూంది చిన్న బల్లమీద ప్రక్క కొబ్బరితాడు మీద రెండువెలిగి... మరకలతో చీరలు ఆచిరు వెలుతురులో నవ్వుతున్నాయ్...మంచంమీద పరుపులోదూది తొంగిచూస్తుంది...నలిగిన తలగడాలు...మాసినదుప్పటి నన్ను హేళనచేశాయ్. ఒక కళపోయిన అద్దం... గోడలకు అద్దాలులేని గోపికాక్రీడల బొమ్మలు చినుగులతో వాలియున్నాయ్. స్థితి అర్థమయింది. ఆమె వస్తూంది. వెనుక ఒక గొంతుక జాలిగా 'అమ్మాయ్ కొంచం ఓపికపడు, లేకపోతే ఈ దినంకూడా పస్తే' అని హెచ్చరిక వినబడింది. హృదయంగల ఏమానవుణ్ణి అయినా ఆస్థిలో ఆమాట ఎంతయినా బాధించకలదు. కడుపుకోసం...సిగ్గు...అభిమానం చంపుకున్నా... ఆమెగతి. ఈ భారతదేశంలో ఎంతమందోకదా... స్వతంత్రం వచ్చింది...ఎవరికి? అదే అర్థంకాదు... దేశంలో దరిద్రజాతులు అభివృది...కార్మిక సౌకర్యాలు లేవు...కర్మాగారలు లైసన్సులు...ఇస్తారు కార్మికుల రక్తంత్రాగుతారు...బీదలు బీదలే... ధనికులు ధనికులే...ఆకలి ఆకలే!

ఆమె వచ్చింది చనువుగా ప్రక్కనకూర్చుంది. 'క్షమించండి ఆలస్యం అయింది' రండి అంది ఎంతో బాధలోన ఇముడ్చుకుంటూ. ఆమె ముఖంలో లేని ఆనందం...తృప్తి...తెచ్చుకున్నా...కళ్ళలో బాధ తెలిసిపోతుంది. నాకు ఎందుకు అచ్చటకు వచ్చానో అదిమరచా...ఆమె మౌనంగాయుంది.

నేను కొంచం...ఆలోచించ.

'నీపేరేమిటో' అన్న ఏదో అధికారంతో ఆమెను కంట్రాక్టు పాడినట్లు మళ్ళిసిగ్గుపడ్డా ఆమెకు ఇది కొత్త అయియుండదు.

'రవణ' అంది.

కొంచం ఆలోచించి 'భోజనం చేశావా?' అన్నా.

'ఏం' అంది ఆశ్చర్యం...బాధకలపి. ఆప్రశ్న ఆమెకు క్రొత్త అయియుండవచ్చు, ఇప్పటివరకు ఆమెను ఆప్రశ్న ఎవరూ వేసియుండరు. దానితో వారికి అవసరంలేదు, డబ్బుతో యంత్రాన్ని కొనుక్కొని ఉపయోగించుకొని పోలేదు. వారికి సంబంధించినదంటే...అసలు వారికికులటకు ఆకలిగాని... బాధగాని యుంటాయని వారికి తెలిసియుండదు. అసలు ఆమెతో మాట్లాడరు...అవసరం తీర్చుకు పోతారు రయిలుబండిలా.

ఆమె మౌనంగాయుండి ఏదో జ్ఞప్తికి తెచ్చుకుంటుంది. కాని మళ్ళీ ఉత్సాహం చూపిస్తూ రండి ఆవిషయం అనవసరం అని మంచం చూపించింది. పాపం అందుకు అలవాటయింది. ఆమెకూడా తనకు అభిమానం...ఆత్మ...బాధ ఉంటాయని మరచిపోయింది. ఆమెకులట, ప్రపంచం ఆమెను బహిష్కరించింది.

'నీజీవితం ఇంతేనా' అన్నా కొంచంజాలిగా. ఆమె కొంచెంసేపుండి ఏడ్వసాగింది. తలపరుపులో గ్రుచ్చి. అప్పుడు ఆమె కార్చిన కన్నీరులో యెంతబాధ యుందో గ్రహించడం కష్టం ఎంతో దుఃఖాని ... ఇష్టంలేని జీవితాన్ని కన్నీరులో తెలిపింది. ఎంతో బాధతో ఎంతో అనుభవం కలిగిన జీవిలాగు అగుపించింది.

'రవణా' అన్నాజాలిగా, ఎంతో చనువు స్నేహం అయినట్టు.

ఏడుస్తున్నావా...ఎందుకు ... అన్నా ఆమె తలనిమురుతూ ఆమె మాట్లాడలేదు...

పూర్వపుదినాలు జ్ఞాపకం వచ్చాయా అన్నా మళ్ళీ.

వద్దు...నన్ను క్షమించండి...నాజీవితం ఇంతే అంటూ వెక్కి ఏడ్చింది.

15 నిముషాలు మౌనంగా గడచింది. ఆమె కన్నీరుతోయుంది రవణా యెందుకు ఏడుపు... నాకో చెప్పవ్...నీజీవితం ఎందుకు ఇలామారిందిఅన్నా.

ఆమె ఆశ్చర్యంగా చూచింది...నాజీవితమా ఎందుకు ఈకులట జీవితం... లోకం బురదగుంటలో క్రిములకంటె హీనంగా చూచే నా జీవితమా...ఎవరి కోసం నావిషాదచరిత్ర...మీరు ఎందుకు వచ్చారు! నాజీవితం జ్ఞాపకం తెప్పించి నన్నుమళ్ళీ ఏడ్పించటానికా వద్దు" అంది గట్టిగా ఎంతో ఆవేశం బాధ కలిపి...కొంచం ఆగి' వరేవినండి...నాలాంటి కులటల జీవితాలు విని ఆనందిస్తారు కదూ ... స్వార్థపరులయిన ధనికులు మాబీద కార్మిక లోకంలో... యంత్రాలుకొని అద్దెగృహాలు నిర్మించి చెడిపోయిన తరువాత రోడ్లమీద పెంటకుప్పలమీద దొర్లడం ఆనందంకదూ మీకు అందిఏడుస్తూ.

నాకు ఆశ్చర్యం కలిగింది ఆమెలో అంతబాధ అన్నిభావాలు ఉంటాయని అనుకోలే... లోకంలో చాలమంది ఆమెకు హృదయం ... బాధలు ఉంటాయని అనుకోరు, కులటకు కామం ఎక్కువని ప్రచా



కేశ కలాపం

ఆ తలకట్టుపైననే మీ ముఖ సౌందర్యంయొక్క వృద్ధిక్షయములు ఆధారపడియున్నవి. ఆ సొగసు క్షీణింపకుండ కేశవర్ధినిచే వృద్ధిచేసుకొనుడు.

మంచి తలకట్టు లేక హీనముగా నుండుటకంటే విచారకరమైనది మరియొకటి లేదు. నష్టపడకుండ కురులను గట్టిపరచుటలో కేశవర్ధినికన్న వేరొకటిలేదు.

అందరు సుందరులు కాకపోవచ్చును. కాని సుందర వేణీభరము నందరూపొందవచ్చును. మీరు, కేశములు బాగుగా యుండినవాటిని అటులనే గట్టిపరచుకొనుడు. కేశములు తక్కువగాయుండిన కేశవర్ధినినివాడి వాటిని వృద్ధిపరచుకొనుడు కేశవర్ధిని కేశవృద్ధికేకాక కేశములకు అందము నిచ్చును.

కేశవర్ధిని

నేడే వాడుడు.

కేశవర్ధిని అ. 14. కేశవర్ధిని సాంపు అ. 14

ప్యాకింగు పోస్టేజి అధికము.

వర్తకు లందరివద్దను దొరకును, లేక

సౌత్ ఇండియా కెమికల్స్

ఆర్. ఎస్. పురం, కోయంబత్తూరు.

రం చేస్తారు. కాని కడుపులో నకనకలాడే ఆకలి కోసం...ఆత్మ అభిమానాలు చంపుకొని శరీరాలను అమ్ముకుంటున్నారంటే కామం...ఆకలి విలువ తెలుస్తుంది.

రమణా క్షమించవ్... నిన్ను బాధించను ... నా కుతూహలంతో నా యీ మనస్సులో నీకు సానుభూతి అర్పించడానికి...అడిగా.

'సానుభూతి' అందివికటంగా 'ఎందుకు ... ఎవరికోసం' "ఒకప్పుడు గొప్పకుటుంబం కాకపోయినా గౌరవంగా బ్రతికాము. మానాన్న మానవ రక్తానిపీల్చి...నన్నీస్థితికి తెచ్చిన ఆకర్మాగారంలోపని చేశేవాడు. నెలకు 30 రూ. ఇచ్చేవారు, మాకు అది సరిపోయేది. నేను ఒకర్తిని కూతుర్ని అవడంమాత్రాన మాఅమ్మ కష్టాలు తెలియని వాతావరణంలో పెంచింది. జాతికికొంచం తక్కువయినా గౌరవంగా బ్రతికాము. కాలంమారింది. కరువు ప్రవేశించింది. మాకుదుర్దినాలువచ్చాయ్ అలాగే అడబ్బుతో సర్దుకు పోతూన్నాం కష్టంకోసం. భగవంతుడికి అది కూడా ఇష్టంలేకపోయింది. ఆదినం మానాన్నను బండిమీద ఇంటికి వేసుకువచ్చారు. అంతే కొన్ని నిముషాలలో నేపోయింది ప్రాణం. ఆరాక్షసగారం మా నాన్న ప్రాణాలుతీసింది. మాఅమ్మ నేను ఎంతో ఏడిచాం. విలపించాం... నాన్నచనిపోయి 15 ది॥ అయింది. జీవితంగడవటం దుర్భరమయింది. అమ్మకు జ్వరం వచ్చింది. ఎవ్వరు ఒకచారెడు బియ్యం యిచ్చేవారు కనుపించలేదు. కర్మాగారపు యజమానిని డబ్బుకోసం అడుగుదామని బయలుదేరా అమ్మవద్దంటుంటే...ఎలా మాన్తాను నాజీవితంలో ఇలా వ్రాసియుంటే" అంది దుఃఖంతో...ఆదినం ఆదివారం యజమాని ఒక్కడే వున్నాడు. అప్పటికి నాకు 15సం॥ అప్పటికి నాకు ప్రపంచం స్థితిపూర్తిగా తెలియదు.

ఆయన దగ్గరకు వెళ్ళాను... సువ్వా రమణా పెద్దదానివిఅయావ్ నీకేంభయం అన్నాడు నవ్వుతూ. నాకు ఆమాటలో అర్థం తెలియలేదు అప్పటికి ఏదో చెప్పాను... విలపించాను ... బ్రతిమాలాను కాని అతడు నవ్వుతున్నాడు... నాకు హృదయంమండింది, లేచి వెళ్ళబోతున్నా తలుపు బయట గొళ్ళెం వేయబడ్డాది. గుండె వేగంగా కొట్టుకుటుంది. రక్తం వేడెక్కింది. కాని నిస్సహాయస్థితి అతడు నాచేయి పట్టుకొని దగ్గరకు లాగాడు. వదిలించుకోడానికి ప్రయత్నించా కాని మధ్యమాంసాలతో మదించిశరీరంతో నాశక్తి...నిర్భలమయింది నానడుం చుట్టు చేతులు వేసి దగ్గరకులాగాడు నాకు నరకంలోనికి వెళ్ళుతున్నట్లనిపించింది... కేకలు వేశా ...లాభంలేక పోయింది ఆమంచం అనేకమంది బీదస్త్రీల మానాల అపహరణ చూస్తూన్నమంచం... నన్నూ చూచింది ఎంతో పెనగులాడా నీరసించి కళ్ళుమూసా ఆక్రూరుడు నా శరీరంతో ఆడుకున్నాడు. తరువాత జీవితంమీద విరక్తి పుట్టింది... నాప్రాణసమానమయినమానంపోయిందని ఆత్మహత్య చేసుకొందామనుకున్నా...కాని దుర్బల హృదయం అందుకు ఒప్పలేదు ... నాఆకలి నా తల్లిప్రాణం...రక్తంత్రాగే ధనికుల సహకారం ... మలినమయినశరీరం.. నన్నీపనికి ప్రోత్సహించింది. దినంలో చాలభాగం ఇందులోగడుస్తుంది. జీవితంలో శాంతి...సుఖంలేవు. అందుకు ఆశకూడా లేదు. చచ్చిపోదామని అనుకుంటా కాని చెయ్యలేను... ప్రపంచంలో ఎందుకు బ్రతుకుతున్నానో నాకేఅర్థం కాదు. ప్రతిదినం నాకు దుఃఖం వస్తుంది ...కాని ఆపుకుంటా...ఈదినం మీరునన్ను ఏడ్పించారు ... అని కన్నీరు కారుస్తుంది.

ఇక ఆకులట విషాదగాథ వినడానికి కాలేదు. రమణ 'వెళ్ళిపోతాలే, అంది.

50 రూ॥ నోటు బల్లమీద పెట్టా ... తలుపు తీసాను. చల్లని గాలివీచింది...

ఆమె వేడి నిట్టూర్పు విడచింది.

ఆ వేడివాయువు నామీదుగా చల్లని గాలిలో కలసి సముద్రంవయిపు పోయింది.